# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 72 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 22 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




రెండురోజుల పర్యటనకు

## బంగ్లా ప్రధాని రాక

### షేక్ హసీనాకు ఎయిర్‌పోర్టులో స్వాగతం

న్యూఢిల్లీ, జూన్ 21 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం భారత్ చేరుకున్నారు. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగ్లా ప్రధాని హసీనాకు కేంద్ర సహాయ మంత్రి కృతివర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత్ పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. భారత్ పొరుగునున్న దేశాల్లో నమ్మకమైన కీలక భాగస్వామి దేశం బంగ్లాదేశ్ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించారు. సార్వత్రిక ..మిగతా 2లో



ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

## 300 కోట్ల అక్రమాలు

### సోదాల్లో అనేక అక్రమాల గుర్తించాం
### ప్రకటన విడుదల చేసిన ఇడి

హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం): మైనింగ్ పేరుతో బీఆర్ఎస్ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ స్పష్టం చేసింది. గత రెండు రోజులుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఉన్న ఎమ్మెల్యే ఇల్లు, ఆఫీసులపై మనీ లాండరింగ్, హవాలా అనుమానాల నేపథ్యంలో ఈడీ ఏకకాలంలో సోదాలు జరిపిన విషయం విదితమే. సోదాలు పూర్తి కావడంతో ఈడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.మైనింగ్ పేరుతో ఎమ్మెల్యే పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. రూ.300 కోట్లమేర అక్రమాలు జరిగాయి. ప్రభుత్వానికి రూ.39 కోట్లు నష్టం చేకూర్చారు. బ్యాంక్ అకౌంట్లలో అక్రమ లావాదేవీలను గుర్తించాం. అక్రమ మార్గంలో కూడబెట్టిన డబ్బుతో రియల్‌ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టారు. సోదాల సందర్భంగా రూ.19 లక్షలు స్వాధీనం చేసుకున్నాం. బినామీల పేర్లతో లావాదేవీలను గుర్తించాం. కొన్ని బ్యాంక్ లాకర్స్‌ని ఇంకా తెరవాల్సి ఉంది. మధుసూదన్ రెడ్డి, మహిపాల్‌రెడ్డికి పలువురు బినామీలుగా ఉన్నారు' అని ఈడీ తన ప్రకటనలో పేర్కొంది.

# రైతాంగానికి శుభవార్త

## ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ



### కేబినేట్ భేటీలో కీలక నిర్ణయం
### ఐదేళ్ల కాలంలో తీసుకున్న రుణాలకు వర్తింపు
### 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయం
### 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు పరిగణన
### మీడియాకు వివరాలు వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఏకమొత్తంలో రణమాఫీ చేయడంతో పాటు, విధివిధానాలను రూపొందించనుంది. ఈ క్రమంలో రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం ఇచ్చింది. రుణమాఫీకి కటాఫ్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీని రుణమాఫీ కటాఫ్ తేదీగా ఏకగ్రీవ తీర్మానం చేసింది రాష్ట్ర కేబినెట్. అంతేకాదు.. రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9, 2023 ముందు నాటికి తీసుకున్న రుణాలన్నింటినీ ఒకే విడతలో మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 47 లక్షలకు పైగా మంది రైతులకు ఊరట లభించనుంది. న్నికల హామీరీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో రుణామాఫీలు చేస్తామని హామీఇచ్చింది కాంగ్రెస్ ..మిగతా 2లో




## బీఆర్ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్ ఆకర్ష్‌కు పోచారం అట్రాక్షన్
### కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత పోచారం
### పోచారం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించిన సిఎం రేవంత్
### తండ్రీకొడుకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం
### తెలంగాణ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లు ప్రకటన

హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం): భారాసకు భారీ షాక్ తగిలింది. తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోచారంతో పాటు ఆయన కుమారుడూ కాంగ్రెస్‌లో ..మిగతా 2లో

## సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

**ఎన్‌డిఎ విజయంతో మరోమారు అధికారం**
**కాశ్మీర్‌లో ఎన్నికల తరవాత రాష్ట్రహోదా**
**అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ**



శ్రీనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం): 'సుస్థిరత'కే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పెద్దపీట వేశారని, సుస్థిరతను కోరుకుంటున్నామనే సందేశాన్ని ఎన్నికలు ఫలితాలు చాటిచెప్పాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా ..మిగతా 2లో

## ఆచార్య జయశంకర్ స్ఫూర్తి ఆదర్శం

### ఆయన స్ఫూర్తితోనే మరింత ముందుకు.. నివాళి అర్పించిన సిఎం రేవంత్ తదితరులు



హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం): తెలంగాణ కోసం జరిగిన మహోద్యమంలో ఆచార్య జయశంకర్ ఆద్యంతం అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆశలే శ్వాసగా ఆయన జీవితం గడిపారని అన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను స్మరించుకున్నారు. ఆయన చిత్రపటం వద్ద సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ భవన్‌లో ..మిగతా 2లో




## సింగరేణికి నష్టం రాకుండా చూస్తా

### తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత
### కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి
### సింగరేణికి కొత్త గనులు కేటాయించాలన్న భట్టి
### త్వరలోనే అఖిలపక్షంతో ప్రధానిని కలుస్తానని వెల్లడి

హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం): సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తానని, తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత అని కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో బొగ్గుగనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన అంశాలను పరిశీలిస్తామని, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం రాకుండా చూస్తానని అన్నారు. ఆదాయం కోసమే బొగ్గుగనుల వేలం వేయడం లేదని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టామని కిషన్ రెడ్డి చెప్పారు. ఒడిశాలోని నైని బ్లాక్‌లో సింగరేణికి లాభం వచ్చే విధంగా ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తామని అన్నారు. దీనిపై త్వరలోనే ఒడిస్సా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడతామని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కాలరీస్ లో కేంద్ర ప్రభుత్వానికి 49శాతం వాటా ఉందని చెప్పారు. సింగరేణిని కాపాడుకునే బాధ్యత కేంద్రంపైనా ఉందని చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. కమర్షియల్ మైన్ యాక్షన్ పారదర్శకంగా జరుగుతుందని, బిడ్డర్స్ కు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ..మిగతా 2లో

రాష్ట్రంలో ఘనంగా

## యోగా వేడుకలు

### నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో పాల్గొన్న కిషన్ రెడ్డి
### దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు



హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం): యోగా అంటే శరీరాన్ని, మనసును కలిపే పక్రియ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన యోగా మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాణులు ప్రకృతితో మమేకమవ్వడమే యోగా అంతరార్థమని తెలిపారు. ఇవాళ ప్రపంచమంతా యోగా వైపు చూస్తోందని చెప్పారు. యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరతాయన్నారు. ప్రధానిగా మోదీ నిర్ణయాన్ని ప్రపంచమంతా ఆచరిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. మోదీ వల్ల యోగాకు అన్ని దేశాల్లో ప్రాముఖ్యత లభించిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ నేర్చుకోవాల్సిన విద్య యోగా అని వివరించారు. హైదరాబాద్‌లోని కన్హా శాంతివనంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమలో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చినజీయర్ స్వామి పాల్గొన్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ..మిగతా 2లో



రాష్ట్ర మహిళా శక్తి ఆధ్వర్యంలో నెలకొల్పిన క్యాంటీన్ ను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

## ప్రతి ఇంటా అమ్మ చేతి వంట

### పేదరిక నిర్మూలన జరగాలంటే మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి
### మహిళా శక్తి క్యాంటీన్లకు సాధ్యం
### సచివాలయంలో క్యాంటీన్లను ప్రారంభించిన మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి
### సర్వపిండితో పాటు పలు వంటకాల కొనుగోలు
### పిండి వంటలు మంచి రుచికరంగా ఉన్నాయని మంత్రి అభినందన

హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలోని మహిళా సంఘ సభ్యులందని కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆ దిశలో గ్రామీణ మహిళలకు ఉపాది అవకాశాలు పెంచుతున్నామన్నారు. ఇప్పటికే గుర్తించిన 17 వ్యాపారాల్లో ..మిగతా 2లో

# ప్రతి ఇంటా అమ్మ చేతి వంట



మహిళా శక్తి బ్రాండ్ తో తయారుచేసిన తినుబండారాలను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి



క్యాంటీన్ లో టిఫిన్ చేయడానికి టోకెన్ తీసుకున్న మంత్రి సీతక్క

**మొదటి పేజీ తరువాయి...**

మహిళా సంఘాలకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి రాష్ట సచివాలయంలో రెండు మహిళా శక్తి క్యాంటీన్లను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంబించారు. సర్వపిండితో పాటు పలు వంటకాలను మంత్రి సీతక్క కొనుగోలు చేసి రుచి చూసారు. మంచి రుచి,నాణ్యమైన ఆహర పథర్దాలను అందిస్తున్న మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను అభినందించారు. సచివాలయంలో సందర్శకులకు తెలిసేలా మంత్రుల పేషిల వద్ద మహిళ శక్తి క్యాంటీన్ల అడ్రస్ తెలిపే ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా సంఘ సభ్యులు తమకు సచివాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఇచ్చినందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అమ్మ చేతి వంటను ప్రతి ఇంటికి అందించేలా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సంఘ సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి.. వేల మందికి ఉపాధి కల్పించాలని కోరారు. పేదరిక నిర్మూలన జరగాలంటే మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పథంలో నడవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యాంటిన్లు, సోలార్ ఉత్పత్తి, ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్ ఫోటోగ్రఫీ, మీ సేవ కేంద్రాల వంటి వ్యాపారాల్లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతున్నామన్నారు. గ్రామాల్లో జరిగే ఫంక్షలకు మహిళా సంఘాలు పిండివంటలు సరఫరా చేసే స్థాయికి ఎదగాలన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లకు సెక్రటేరియట్లో మొదటి అడుగు పడిందన్న మంత్రి 20 రోజుల్లో జిల్లా ఆస్పత్రుల్లో మహిళా శక్తి కాంటీన్లను ప్రారంభించే పనులను వేగవంతం చేయాలని సీఎస్ శాంతి కుమారిని కోరారు. తెలంగాణ మహిళా సంఘాలు దేశానికే ఆదర్శంగా ఎదుగుతాయన్న నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేసారు. మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంబోత్సవ కార్యక్రమంలో మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారితో పాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పీఆర్ అండ్ ఆర్ డీ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, సీఎం కార్యలయ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

### కార్పొరేట్ క్యాంటీన్లను తలపిస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లు


సచివాలయంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటిన్లు కార్పోరేట్ క్యాంటీన్లకు తీసిపోని విధంగా ఉన్నాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మహిళా సమాఖ్యలు ఏర్పాటు చేసిన రెండు క్యాంటిన్లు చూడగానే ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. ఈ క్యాంటీలన్లలో పిండివంటలు, చిరుతిల్లు, స్నాక్స్, స్వీట్లు, పొడులు, పచ్చల్లు, సర్వప్ప, సకినాలు, హరిసెల వంటి తెలంగాణ చిరు తిల్లను విక్రయిస్తున్నారు. మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి సీతక్క సర్వపిండిని కొనుగోలు చేసారు. మహిళా సంఘ సభ్యుల అతీధ్యాన్ని స్వీకరించి పిండి వంటల రుచి చూసారు. పచ్చడితో గారేలను రుచి చూసి తన చిన్ననాటిని గుర్తు చేసుకున్నారు. తమ ఇంటిలో తిన్నట్లుగానే పిండి వంటలు రుచిగా ఉన్నాయని మంత్రి కితాబిచ్చారు. దినదినాభివృద్ధిగా వ్యాపారం వర్ధిల్లాలని ఆకాక్షించారు. తమకు శిక్షణ ఇచ్చి క్యాంటిన్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఇచ్చినందుకు మహిళా సంఘాల సభ్యులు మంత్రికి దన్యవాదాలు తెలిపారు. మీ సహకారంలో మరింత ముందుకు వెళ్లామన్నారు.



# సింగరేణికి నష్టం రాకుండా చూస్తా

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. పదేండ్ల క్రితం పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని, కొత్త పాలసీ వల్ల నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 10వ బొగ్గు వేలం పక్రియను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. సింగరేణికి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ ప్రకారం సింగరేణి కి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మల్లు భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి కాకుండా మొట్టమొదటి సారి కమర్షియల్ బొగ్గు గనుల వేలం పక్రియ హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కిషన్ రెడ్డికి తెలంగాణ పరిస్థితులు బాగా తెలుసన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణకి ఆయువు పట్టు, కొంగుబంగారం అన్నారు. సింగరేణి బొగ్గు వల్లే మన రాష్ట్రంలో థర్మల్ ప్లాంట్స్ నడుస్తున్నాయన్నారు. 130 ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు కొత్త బ్లాక్ లు కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్రైపాక్షిక ఒప్పందాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. 1400 వందల మిలియన్ టన్నులు బొగ్గును తియ్యడానికి అవకాశం ఇంకా ఉందని తెలిపారు. 2015లో కొత్త చట్టం వల్ల సింగరేణి తనకు ఉన్న అర్హతలను కోల్పోయిందని తెలిపారు. సత్తుపల్లి, కోయగూడ, మరో రెండు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని కేంద్రం వద్ద ప్రతిపాదన ఉ ఒదన్నారు. సింగరేణి ప్రభుత్వ సంస్థ, ?కేంద్రం సింగరేణికి సహకారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గతంలో ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి కోల్ బ్లాక్ కు వెళ్లాయన్నారు. రిజర్వేషన్లు పక్కన పెట్టీ ప్రైవేటీకరణ దిశగా వేలం పాట నడవడం వల్ల సింగరేణికి నష్టం వాటిల్లిందన్నారు. 2039 నాటికి సింగరేణి మూతపడే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.రిజర్వేషన్ కోటా లో బొగ్గు బ్లాక్ లు కేటాయించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంలో కిషన్ రెడ్డి చొరవ చూపాలని అన్నారు. కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని తెలిపారు. సింగరేణి సంస్థకు కొత్త గనులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి సంస్థ బతకాలి అంటే కొత్త గనులు కేటాయించడం ఎంతో అవసరముందుని తెలిపారు. సత్తుపల్లి, కొయగూడ బ్లాక్ ల పాత లీజు రద్దు చేసి..వాటిని సింగరేణికి కేటాయించాలి కోరుతున్నామన్నారు. సింగరేణి భవిషత్ కోసం మరో 0.5 పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సింగరేణి సంస్థను కాపాడేందుకు చట్టంలో మార్పులు చేయాలని కోరుతున్నామని భట్టి కోరారు.



రెండురోజుల పర్యటనకు
# బంగ్లా ప్రధాని రాక

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల అనంతరం కొత్తగా ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. దేశానికి వస్తున్న ద్వైపాక్షిక దేశం బంగ్లాదేశ్ అని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా భారత రాష్ట్రపతి దౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోపాటు ప్రధాని నరేంద్ర మోదీతో బంగ్లా ప్రధాని హసీనా సమాశమవనున్నారు. మరోవైపు జూన్ 9వ తేదీ ప్రధాని మోదీతోపాటు ఆయన కేబినెట్ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వారిలో బంగ్లా ప్రధాని షేక్ హసీనా కూడా ఉన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా భేటీ అయిన విషయం విధితమే.

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

**మొదటి పేజీ తరువాయి...**

మూడోసారి అధికారంలోకి రావడాన్ని ప్రస్తావిస్తూ, సుస్థిర ప్రభుత్వమనే కొత్త శకంలోకి దేశం అడుగుపెట్టిందన్నారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే తిరిగి రాష్ట్ర హోదా కలిగించున్నామనే సంకేతాలిస్తూ, అసెంబ్లీ ఎన్నికల ద్వారా కశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో రెండ్రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని శుక్రవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ఫలితాలు చూపెట్టిందని, పనితీరు ఆధారంగానే ప్రజలు 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. తమకంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, గత శతాబ్దంలోని చివరి దశాబ్దంలో అస్థిర ప్రభుత్వాలను చూశామనీ, పదేళ్లలో ఐదుసార్లు ఎన్నికలు జరిగాయని అన్నారు. ఎన్నికలకే దేశం పరిమితమైందే కానీ ఎలాంటి ప్రగతి సాధించలేకపోయిందన్నారు. ఇలాంటి అస్థిరత, అనిశ్చితి సమయంలో ఇండియాను ముందుకు తీసుకువెళ్లేందుకు తాము పగ్గాలు చేపట్టామని, పలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని చెప్పారు. ఇదంతా గతమని, ఇప్పుడు ఇండియా సుస్థిర ప్రభుత్వ శకంలోకి అడుగుపెట్టిందని, ప్రజాస్వామ్యం మరింత పటిష్టమైందని అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతలో జమ్మూకశ్మీర్ పాత్ర కీలకమని చెప్పారు. మానవత్వం, ప్రజాస్వామ్యం, కశ్మీరియత్ కోసం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కన్నకలలు సాకారం కానున్నాయని అన్నారు. ఈ ఎన్నికలతో జమ్మూకశ్మీర్ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం, తద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలు సైతం జరుగుతున్నాయని చెప్పారు. రూ.1,500 కోట్ల విలువచేసే 84 ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులను గురువారం ప్రారంభించనున్నట్టు కూడా ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. రూ.1,800 కోట్లతో వ్యవసాయరంగానికి చెందిన ప్రాజెక్టులను ప్రారంభించ నున్నామని, కొత్త జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించనున్నామని చెప్పారు. గత పదేళ్లలో కశ్మీర్ స్టార్టప్‌లు, స్కిల్ డవలప్‌మెంట్, క్రీడల్లో ముందుకు దూసుకెళ్లోందని, పాలిటెక్నిక్ సీట్లు పెరిగాయని, న్యూ స్కిల్స్‌కు అవకాశాలు పెరగాయని, ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ నిర్మాణాలతో పాటు కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం కూడా జరుగుతోందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి స్థాపనకు అవరోధం కలిగిచే టెర్రరిస్టులకు గుణపాఠం చెప్పేందుకు తమ ప్రభుత్వం ఎంతమాత్రం వెనుకాడదని స్పష్టం చేశారు.

# ఆచార్య జయశంకర్ స్ఫూర్తి ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి...**



మాజీమంత్రులు జగదీశ్ రెడ్డి తదితరులు జయశంకర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలోనే తెలంగాణ ప్రాంతానికి జరగనున్న అన్యాయంపై ఆచార్య జయశంకర్ మాట్లాడారని చెప్పారు. జీవితాంతం తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం, వివక్షపై తెలంగాణ ప్రజలను జాగృతం చేశారన్నారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ఆయన స్ఫూర్తితోనే కెసిఆర్ కృషి చేసారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్థంతి సందర్భంగా వరంగల్‌లో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం జయశంకర్‌సార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సార్ చూపిన బాటలో పయనిస్తామన్నారు.

# రైతాంగానికి శుభవార్త

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉండటం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ లేకపోవడంతో రుణాల మాఫీపై స్పీడ్ పెంచింది సర్కార్. ప్రధానంగా ఆగస్ట్ 15 లోపు రైతు రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన మేరకు.. ప్రభుత్వం స్పీడ్ పెంచింది. రైతు రుణాల మాఫీ ప్రధానంశంగా రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నాడు భేటీ అయ్యింది. ఈ భేటీలో రైతు రుణమాఫీ ఎలా చెయ్యాలి. దశల వారీగా చేయాలా? ఒకేసారి చేయాలా? అర్హులు ఎవరు? ఎవరి రుణాలు మాఫీ చేయాలి? అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు. అది కూడా ఆగస్ట్ 15 లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. రుణమాఫీపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 9 2023లోపు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, మద్దతు ధరపై ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంది. ఇందుకు అవసరమైన నిధుల సవిరీకరణతో పాటు విధివిధానాలను కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నారు. అయితే.. ఈ పథకాలకు ఎవరెవరు అర్హులు అన్న దానిపై నిర్ణయం కూడా తీసుకోనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ట్యాక్స్ చెల్లింపు దారులు రైతు రుణమాఫీ వర్తించే అవకాశం లేదు. ఇప్పటికే అధికారులు మహారాష్ట్ర, రాజస్థాన్ వెల్లి అక్కడ అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు అధికారులు. ఈ కేబినెట్ మొత్తం రైతులకు సంబంధించిన ప్రయోజనాలపైనే ఎక్కువగా చర్చించారు. కేబినేట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి వివరాలను విరీడియాకు వెల్లడించారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ విధానమని, రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ.. ఏదైనా మాట చెబితే అది శిలా శాసనం. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొని నిలబడి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా నాయకుల గొప్పతనం.. కమిట్ మెంట్. 2022 మే 6 వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రుణమాఫీ హామీఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీమేరకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం 2014, 2018లో రుణమాఫీ చేసింది. మొదటిసారి రూ.16వేల కోట్లు, రెండో సారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసింది. అప్పటి ప్రభుత్వం 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయించింది. మా ప్రభుత్వం 2018 డిసెంబరు 12 నుంచి మొదలు పెట్టి.. 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకుంది. ఐదేళ్ల మధ్య కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు తీసుకున్న రుణాలు రూ.2లక్షల వరకు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రుణమాఫీతో 47 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుందని తెలిపారు. రుణమాఫీ విధివిధానలను జివోలో తెలియచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా అమలుపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని అన్నారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తుందని అన్నారు. జులై 15లోపు ఉప సంఘం నివేదిక ఇస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేస్తాం. రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లు అవసరమని అంచనా వేశాం. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాలను ఇకపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విరీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. అయితే, ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.

రాష్ట్రంలో ఘనంగా
# యోగా వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...**

కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడంతో పాటు మరో పది మందితో యోగా చేసేలా కృషి చేయాలని బండి సంజయ్ పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి నిత్యం యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కుని దేశవ్యాప్తంగా యమోగా వేడుకలు ఘనంగా జరిగాయి. పలు రాష్ట్రాల్లో యోగాలో మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. బిజెపి అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రులు యోగా డేలో యోగాసస నాలు వేశారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో చిన్నారులతో పాటు పలువురు హాజరయ్యారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 నుండి ఏటా జూన్ 21న జరుపుకుంటున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం యోగా వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ యోగాసనాలు వేశారు. స్వచ్ఛంద, ఆధ్మాత్మిక సంస్థలు ఆధ్వర్యంలో పలుచోట్ల యోగా శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు. యోగా విశిష్టతలు, దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆస్తులు, అంతస్తులు ఎన్ని ఉన్నా ప్రయోజనం లేదని సంపూర్ణ ఆరోగ్యమే ఓ వరమని మంత్రులు పలువురు చెప్పారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని... ఒత్తిళ్లను దూరం చేసుకోవచ్చని తెలిపారు. మరోవైపు పలుచోట్ల మంత్రులు, ప్రజలు యోగా వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రులందరూ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ వాసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ఆసనాలు వేశారు. యోగా ప్రాధాన్యతను వివరిస్తూ... ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను శిక్షకులు వివరించారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

**మొదటి పేజీ తరువాయి...**

చేరారు. ఎన్నికల సందడి సద్దు మణగడంతో కాంగ్రెస్ ఆకర్శ్‌కు పదను పెట్టింది. చాపకింది నీరులా వ్యవహారం చక్కబడింది. అనూహ్యంగా పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా సిఎం రేవంత్‌ను తన ఇంటికి ఆహ్వానించారు. దీంతో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి బలరామ్ నాయక్ తదితరులు నేగా పోచారం ఇంటికి వెళ్లారు. కాసేపట్లోనే ఈ ప్రకటన వచ్చింది. అనంతరం రేవంత్, పోచారం విరీడియాతో మాట్లాడారు. రైతుల సంక్షేమానికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నో సేవలందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. ఈ విషయంలో పోచారం సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదని.. పండగ చేసే బాధ్యత తమదని చెప్పారు. రైతు సంక్షేమ రాజ్యం కోసం సహకరించే అందరి మద్దతు తీసుకుని ముందుకెళ్తామన్నారు. పోచారం లాంటి వారి సలహాలు తీసుకుని ముందుకు వెళతామని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించామన్నారు. అండగా పెద్దలు నిలబడాలని కోరినట్టు వెల్లడించారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం పోచారం కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. 'రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతాం. రైతు రుణమాఫీ విధివిధానాలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నాం. భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సముచిత గౌరవం ఇస్తాం. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆయన సహకారం తీసుకుంటాం. ఇది రైతు రాజ్యం.. రైతు సంక్షేమ రాజ్యం.. రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకుని పోతాం.' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉదయం పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తి అయిన వేళ ఇవాళ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సుమారు రెండు గంటల చర్చల అనంతరం పార్టీలో చేరుతున్నట్టు మాజీ స్పీకర్ పోచారం విరీడియాకు తెలిపారు. రైతు బిడ్డను కాబట్టి.. వ్యవసాయంతో ఉన్నటువంటి అనుబంధం తెలుసు కాబట్టి వారు తీసుకుంటున్న నిర్ణయాలకు అండగా ఉండాలని, రైతులు బాగుపడాలని, వారి కష్టాలు తీరాలని ఉద్దేశంతో రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. కొన్ని సమస్యలు వస్తాయి.. వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారు. వారి కేబినెట్‌ను అభినందిస్తున్నాను. నా జీవితంలో రాజకీయంగా ఆశించేది ఏం లేదు. రైతులతో పాటు వ్యవసాయం బాగుండాలి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రగతిలో చేదోడు వాదోడుగా ఉండాలని నిర్ణయించుకున్నాను అని పోచారం తెలిపారు. టీఆర్ఎస్ కంటే ముందు టీడీపీలో ఉన్నాను. ఆనాడు ఉన్న పరిస్థితులను బట్టి టీఆర్ఎస్‌లో చేరాను. కాంగ్రెస్ పార్టీతోనే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. మళ్లీ చివరగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. రేవంత్ కార్యక్రమాలు నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని కాంగ్రెస పార్టీలో చేరాను. రైతుల సంక్షేమాన్ని మాత్రమే నేను కోరుకుంటున్నాను. రేవంత్‌ను భగవంతుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నానని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న పరిణామాలను గమనిస్తు న్నానని.. సీఎం రేవంత్‌ను మనస్ఫూర్తిగా ఇంటికి ఆహ్వానించానని పోచారం తెలిపారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల ప్రగతికి తీసుకున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు. తాను రైతుబిడ్డనని.. అందుకే ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అండగా ఉండాలనే రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు వివరించారు. సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారు. నా జీవితంలో ఆశించేది రైతు సంక్షేమం తప్ప ఇంకేవిరీ లేదు. గతంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశాను. అందరి సహకారంతో రాష్ట్ర భవిష్యత్ కోసం పనిచేస్తాం. నా రాజకీయ జీవితం ప్రారంభమైందే కాంగ్రెస్‌తో. ఆ తర్వాత తెదేపా, భారాసలో పనిచేశాను. రేవంత్ చేపడుతున్న కార్యక్రమాలకు అండగా ఉండాలనే కాంగ్రెస్‌లో చేరాను. తను ఇప్పుడు పదవులకోసం పాకులాడే అవసరం లేదన్నారు. 20 ఏళ్లు రాష్ట్రానికి నాయకత్వం వహించే ఓపిక ఆయనకు ఉంది. మాకు వయసైపోయింది.. పనిచేసే నాయకుడిని ప్రోత్సహించాలని పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఇటివల పార్లమెంట్ ఎన్నికల్లో విఫలమైన బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం దారుణంగా తయారైంది. పార్టీలోని కీలక నేతలు క్రమంగా పార్టీని వీడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లగా, శ్రీనివాస్ రెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయ్యారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం నుంచి 2009 నుంచి 2023 వరకు వరసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎంపిక కావడం విశేషం. ఆ క్రమంలోనే పోచారం తెలంగాణ ప్రభుత్వంలో 20142019 వరకు వ్యవసాయ మంత్రిగా, 2019 జనవరి 17 నుంచి 2023 డిసెంబర్ 6 వరకు తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నుంచి కీలక నేతలైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎంపీ రంజిత్ రెడ్డి, కేకే, కడియ శ్రీహరి, కడియం కావ్యాలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాదు మరికొన్ని రోజుల్లో ఇంకొంత మంది నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేపథ్యంలోనే పోచారంతో సీఎం భేటీపై ఎమ్మెల్యే దానం నాగేందర్ రెడ్డి స్పందించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరనున్నట్లు తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని స్పష్టం చేశారు. కేసీఆర్ విధానాలే బీఆర్ఎస్ పార్టీని ముంచాయని వ్యాఖ్యానించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డే కాదు, చాలామంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని దానం అన్నారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్లో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందన్నారు. ఇక చేరనున్న వారిలో కాలే యాదయ్య, అరికపూడి గాంధీ, గూడెం మహిపాల్ యాదవ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే వివేకానంద్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ ఉన్నారని చెప్పారు. దీంతోపాటు మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చేరికలపై రెండు మూడు రోజులుగా సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, సునీల్ కనుగోలు చర్చించారని అన్నారు. మరోవైపు హరీష్ రావుతో కలిసి పలువురు బీజేపీకి వెళ్లేందుకు ట్రై చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి అందరు నేతలు వెళ్లి పోతే ఇక చివరికి మిగిలేది కేసీఆర్, ఆయన కొడుకు కేటీఆర్, కుమార్తె కవిత, మేనల్లుడు హరీశ్ రావు మాత్రమే మిగిలే విధంగా అనిపిస్తుంది.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో యోగా డే



వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగా చేస్తున్న శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, ఉద్యోగులు



యోగా చేస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో యోగా చేస్తున్న విద్యార్థులు



బుద్వేల్, జూన్21(ప్రభాత ఉదయం) : ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, యోగా ద్వారా ఆరోగ్యం లభిస్తుందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అత్తాపూర్ లక్ష్మీ నగర్ పార్కులో జరిగిన యోగ డే లో ఆయన పాల్గొని కాలనీవాసులతో కలిసి యోగా చేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

### వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో...

వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన యోగా డే లో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామి రెడ్డి తో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యోగా డే లో వందలాది మంది విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎర్ర అంజయ్య ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో యోగా డే నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు యోగా డే లో పాల్గొని విన్యాసాలు చేశారు.

### ప్రతిరోజు యోగా చేయాలి : వై శ్రీధర్

ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటామని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో జరిగిన యోగా డే లో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేయాలన్నారు. ఈ సందర్భంగా యోగా నేర్పించే గురువులను సన్మానించారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మదుబన్ కాలనీ లో మునగపాటి చంద్రయ్య, అడికె రాజు , గోవిందరాజ్, మేకల వెంకటేష్ , దన్ను సింగ్, యాదగిరి లు యోగా లో పాల్గొన్నారు.




అత్తాపూర్ లక్ష్మీ నగర్ పార్కులో జరిగిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి







యోగా గురువులకు సన్మానం



యోగా డే లో పాల్గొని విన్యాసాలు చేస్తున్న రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య, అధ్యాపకులు



మధుబన్ కాలనీలో యోగా చేస్తున్న వాకర్స్ టీం






## స్వదేశీ జాగారణ మంచ్ అద్వర్యంలో స్వయం ఉపాధీ యువత సాధికారత సదస్సు

### కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కలశాలలో ఆకట్టుకున్న సదస్సు

మొయినాబాద్ జూన్ 21 (ఉదయం) చిలుకూరు రెవెన్యూ పరిధిలో గల కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్వదేశీజాగారణ మంచ్ అద్వర్యం లో స్వయం ఉపాధీ మరియు యువతసాధికారత సదస్సు కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కలశాల లో నిర్వించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అధితి గా విచ్చేసిన అఖిల భారతాస్వదేశిజాగరణ ప్రముఖ్ అన్నదశంకర్ జి మాట్లాతూ యువతా తన యొక్క సృజనాత్మకతా తో స్వయం ఉపాధిరంగం లో రాణించి ఉద్యోగాలారూపకల్పనలు చేసి స్వాభిమానము తో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు అనేక అవకాశాలను అదిపుచ్చికొని యజమానులుగా ఎదిగి దేశాభక్తీ నీ చాటాలన్నారు దేశం లోని ఉత్పాదక రంగాలో ఎదిగినా చాలా మంది ని స్ఫూర్తి గా తీసుకొని అన్నిరకాల రంగాలలో ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్ళాలని , ప్రపంచానికి అదర్శంగా ఉండేందుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ ఈశ్వర్ , కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి ,సెంట్రల్ లీగల్ సెల్ మెంబర్ పడమటి మొహన్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర ట్రైనింగ్ సెల్ కన్వీనర్ సుధీంద్ర , బిజెవైఎమ్ మండల్ అధ్యక్ష్యుడు శ్రీకాంత్ ,ప్రధాన కార్యదార్శి ఎల్లేష్ ,శ్రీనాథ్ జైపాల్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి ,శ్రీధర్ ,శ్రీకాంత్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.ద

## పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే చర్యలు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక



హైదరాబాద్, జూన్ 21(ప్రభాత ఉదయం) రైస్ మిల్లర్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి వేధింపులు ఉండవని పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మాదాపూర్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు జరిగే మూకాంబికా రైస్, గ్రెయిన్‌టెక్ ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ప్రదర్శనలో బహుళజాతి, ప్రైవేట్ కంపెనీలకు చెందిన 120 స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ రైస్ మిల్లింగ్ పరిశ్రమను ముఖ్యమైన రంగంగా గుర్తిస్తామన్నారు. రైస్ మిల్లింగ్ వ్యాపారం, అనుమతులు, స్థాపన సులభతరం చేస్తామని ఆయన తెలిపారు. రైతులు, మిల్లర్లకు మేలు జరిగేలా చూస్తామన్నారు.నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే ప్రజలకు అందించాలని సూచించారు. మిల్లర్లు ఎవరూ పీడీఎస్ బియ్యం జోలికి వెళ్లవద్దన్నారు. పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన ఆయన హెచ్చరించారు.



## వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు శ్రీజ్ఞానాంబికదేవికి పుష్పాబిషేకం

కొత్తకోట, జూన్ 21(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము సప్తమాదశ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు మూడవరోజు శ్రీజ్ఞానాంబికదేవికి పుష్పాబిషేకం మరియు శ్రీ చక్రానికి కుంకుమార్చన జరిగింది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు కొత్తకోట కు చెందిన ఆనంద్ జ్యూవెలరీ వర్క్స్ యజమానులు అన్నదానం చేశారు.





ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నమస్కరిస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

బుద్వేల్, జూన్21(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో నిర్వహించారు. ప్రధాన ద్వారం వద్ద ఉన్న జయశంకర్ విగ్రహానికి ఇన్చార్జి రిజిస్ట్రార్, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి. రఘురామి రెడ్డి పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించారు. జయశంకర్ సార్ అమర్ రహే అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ , పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురామి రెడ్డి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సీమ, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జె. సత్యనారాయణ, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి, వ్యాయామ విద్య విభాగాధిపతి డాక్టర్ సురేష్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. సుమాలిని, డాక్టర్ ఎ.మీనా, డాక్టర్ కె.అరుణ, డాక్టర్ పి. ప్రశాంత్, డాక్టర్ రంజిత్, కె. చైతన్య పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి లో పాల్గొన్న వర్సిటీ ఉన్నతాధికారులు , ఉద్యోగులు








మొయినాబాద్ చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులర్పిస్తున్న నాయకులు

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

### ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులు అర్పిస్తున్న మండల , విశ్వకర్మ సంఘం నాయకులు

### ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

మొయినాబాద్ జూన్ 21( ఉదయం) తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులులు అర్పించారు తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త, ఉద్యమ సూర్తి ప్రధాత 'ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ నక్షత్రం జవంత్ కొనియాడారు. జయశంకర్ 13వ వర్ధంతిని పురస్కరించుకుని మొయినాబాద్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూల మాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం,అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ కోసం చేసిన ఆయన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహానీయుడని కొనియాడారు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి మాట్లాడుతూ సమైక్యపాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు ప్రజలను జాగృతం చేయడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన అన్నారు తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంత వరకు ఉద్యమించారని తెలిపారు ప్రతి ఒక్కరూ జయశంకర్ అడుగుజాడలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ రాజ్ గోపాల్ చారి, కోశాధికా, రమేష్ చారి , మాజీ అధ్యక్షుడు కృష్ణమాచారి ,దర్శన్ చారి, ప్రచార కార్యదర్శి యాదగిరి చారి, నాయకుడు జీనుకుంట జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

## ఐఐఆర్ఆర్‌లో రెయిన్ ఔట్ షెల్టర్ ప్రారంభం



రాజేంద్రనగర్ లోని ( ఐఐఆర్ఆర్) లో రెయిన్ అవుట్ షెల్టర్ కు శంకుస్థాపన చేస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్( ఫౌండేషన్) సంజయ్ ప్రకాష్ తదితరులు



సంజయ్ ప్రకాష్ ను సన్మానిస్తున్న ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం




మాట్లాడుతున్న సంజయ్ ప్రకాష్

### ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎస్ బి ఐ మేనేజింగ్ డైరెక్టర్(ఫౌండేషన్) సంజయ్ ప్రకాష్

బుద్వేల్, జూన్21(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని భారతీయ వరి పరిశోధన సంస్థ ( ఐఐఆర్ఆర్) లో శుక్రవారం రెయిన్ ఔట్ షెల్టర్ కు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఫౌండేషన్) సంజయ్ ప్రకాష్ తో పాటు ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతాంగానికి మేలు చేయడానికి చేపట్టే ప్రాజెక్టులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారమందిస్తుందన్నారు. ఇటీవల కాలంలో నేరుగా విత్తే వరి సాగు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగంలో వేగంగా ప్రజాధరణ పొందుతున్నదని తమ దృష్టికి వచ్చిందని గుర్తు చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ నాటు పద్ధతితో పోలిస్తే నేరుగా విత్తే వరి సాగువలన చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. 40శాతం నీరు, కూలీల ఖర్చు, 20 నుంచి 30శాతం సాగు ఖర్చు లు ఆదా ఆవడంతో పాటు మిథైన్ గ్యాస్ విడుదలను తగ్గించి సమమైన దిగుబడిని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా డైరెక్టర్ డాక్టర్ వికేసింగ్, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ వై. మాథూర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి , అటారీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎస్ మీరా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ వి. సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ ట్రాకర్ ఎన్ హెచ్ టి ఎస్ యాప్‌లపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలి





గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం)ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పోషన్ ట్రాకర్ ఎన్ హెచ్ టిఎస్ యాప్ లపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆస్పిరేషనల్ బ్లాక్ గట్టు మండలం అంగన్వాడి టీచర్లకు పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టిఎస్ యాప్ పై అవగాహన సదస్సు ఏర్పాటు నిర్వహించారు. రోజువారి కార్యక్రమాలను యాప్ లో నమోదు చేయాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇండికేటర్స్ ఖచ్చితంగా పురోగతిని పెంచే విధంగా కృషి చేయాలని, ఇండికేటర్లపై చాట్ల ద్వారా సెంటర్ యొక్క ప్రగతిని బట్టి టీచర్స్ కి గ్రూప్ డిస్కషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం రోజు వారి నివేదికలను తప్పనిసరిగా యాప్ లలో నమోదు చేయాలని సిడిపిఓ కమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమలాదేవి, డి డబ్ల్యూ ఓ ట్రైనింగ్ శిక్షకులు రఘు, కళ్యాణ్ , సూపర్వైజర్లతో పాటు ఏబిపి కోఆర్డినేటర్ అఫ్సర్ పాల్గొన్నారు.



గద్వాల మాజీ ఎస్ పి రుదిరాజ్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డాక్టర్ ప్రేమ్ కుమార్

## ఎస్‌పి రీతి రాజ్ సేవలు మరువలేనివి

### డాక్టర్. ప్రేమ్ కుమార్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం) గద్వాల్ జిల్లా ఎస్ పి రితి రాజ్ సేవలు మరువలేనివి అని సమావేశం లో డాక్టర్ ప్రేమ్ కుమార్ శుక్రవారం ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా గద్వాల ఎస్పీగా పనిచేసిన రితిరాజ్ ను డాక్టర్ ప్రేమ్ రాజ్ సన్మానించి వీడ్కోలు పలికారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గద్వాల్ జిల్లా ఎస్పీ రీతి రాజ్ జిల్లా ఎస్పీగా పని చేసిన అనతి కాలంలోనే ప్రజలకు చేరువుగా ఉండి ఎన్నో సేవలు అందించాలన్నారు. మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా వచ్చేలా చేశారని, పోలీస్ కుటుంబంలో మంచిగా చదివే విద్యార్థుల కి ప్రోత్సాహకాలు అందించారని,అంతే కాకుండా మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేపట్టారని, డిపార్టుమెంటు లో ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకొని, సమస్యలు పరిష్కరించాలన్నారు. బదిలి పై వెళ్తున్నా ఎస్పీ రితిరాజ్ ఎక్కడ ఉన్నా భవిష్యత్ లో ప్రజల కు మంచి చేస్తూ , ప్రభుత్వ మన్ననలు అందుకోవాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఆకాంక్షించారు.

# రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా కోర్సులకు అప్లికేషన్ ఆహ్వానం



హైదరాబాద్, జూన్ 21(ప్రభాత ఉదయం) శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం లో రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా కొరకు నోటిఫికేషన్ జారీ చేసింది. రెండు సంవత్సరాల వ్యవధి గల ఉద్యాన డిప్లమాలో మొత్తం 200 సీట్లు ఉ ంటే, ఉద్యాన విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ లు ఆదిలాబాద్, రామగిరి జిల్లా కొల్లాపూర్ పాలిటెక్నిక్ లో 40 చొప్పున ఇంటెక్ కెపాసిటీ ఉంది. అలాగే మరో రెండు అఫిలేటెడ్ పాలిటెక్నిక్ లు కూడా అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. సూర్యపేట లోని గడ్డిపల్లి లో గల గంటా గోపాల రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్, అలాగే మహబూబాబాద్ లోని తొర్రూర్ లో గల విశ్వదార హార్టికల్చర్ పాలిటెక్నిక్ ల్లో కూడా 40 చొప్పున సీట్లు ఉన్నాయి. ఇప్పటికే అప్లికేషన్లు తీసుకుంటుంది. ఈ నెల 15 నుంచి మొదలైన అప్లికేషన్లు వచ్చే నెల అంటే జూలై 15 వరకు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాలీసెట్ 2024 లేదా పదో తరగతి అయిన వాళ్ళు లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు డిప్లమాకు దరఖాస్తు చేసుకోవచ్చు. పాలీసెట్-2024 ర్యాంకు లేదా సమానమైన పరీక్ష ద్వారా ప్రతిభ ఆధారంగా విద్యార్థుల అడ్మిషన్లు ఉ ంటాయి. 31.12.2024 నాటికి కనీసం 15 సంవత్సరాలు, గరిష్టంగా 22 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. 60 శాతం సీట్లు గ్రామీణ ప్రాంతాల్లో కనీసం నాలుగు సంవత్సరాలు చదివిన విద్యార్థులకు కేటాయిస్తారు. అన్ని కళాశాలలో హాస్టల్ ఉంది.

**మోజెర్ల ఉద్యాన కళాశాలలో ఉద్యాన డిప్లమా**

వనపర్తి జిల్లా మోజెర్లలోని ఉద్యాన కళాశాల ప్రాంగణంలో కొల్లాపూర్ ఉద్యాన పాలిటెక్నిక్ ఉన్నది. ఇక్కడ విద్యార్థిని, విద్యార్థులకు కావాల్సిన బోధన, బోధనేతర సిబ్బందితో పాటు హాస్టల్ వసతి, ప్రయోగశాలలు, తోటల విస్తీర్ణం ఉన్నది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని ముఖ్యంగా వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల విద్యార్థులకు ఇక్కడి ప్రాంగణం దగ్గరగా ఉంది. కాబట్టి ఇక్కడ అడ్మిషన్లు తీసుకుంటే వాళ్లకు అన్ని విధాల మేలుగా ఉంటుంది అని పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పిడిగం సైదయ్య చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యం, ఉద్యాన ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో, భవిష్యత్తులో శిక్షణ పొందిన ఉద్యాన మానవ వనరులకు మేలైన ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రత్యేకించి గ్రామీణ యువత ఉద్యాన డిప్లమా పూర్తి చేసినట్లయితే ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. నర్సరీ మొదలుకొని చీడపీడల యాజమాన్యం, ఉద్యాన పంటల శాస్త్రీయ ఉత్పత్తి, ఉ త్పాదకత పెంపుదలలో మెలకువలు అలాగే పంట కోత అనంతరం విలువల జోడింపు వంటి అంశాలపై విద్యార్థులకు డిప్లమా లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది. రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యాన పరిశ్రమలు, ఆయిల్ ఫామ్ పరిశ్రమలు తోపాటు అనేక విభాగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. నేరుగా బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో హార్టి సెట్ ద్వారా సీటు సంపాదించవచ్చు. విత్తన, పురుగుమందులు, ఎరువుల కంపెనీల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. మరిన్ని వివరాలకు అడ్మిషన్ కు సంబంధించి మరిన్ని వివరాల కోసం హెల్ప్ డెస్క్ నెంబర్లు: 9652456779, 833981354 లను సంప్రదించాలని విశ్వ విద్యాలయం రిజిస్టర్ తెలిపారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం) యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగ గురువు మల్లికార్జున సాక్రే అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యోగ గురువు మల్లికార్జున సాక్రే ఆధ్వర్యంలో విద్యార్థినిలకు 45 నిమిషాల పాటు యోగా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యోగ వల్ల శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుందని , మనసు ప్రశాంతంగా ఉండి ఏకాగ్రతతో చదివి భవిష్యత్తులో ఒక మంచి స్థానాన్ని పొందవచ్చు అని మల్లికార్జున సాక్రే వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులు , విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## పార్టీ కోసం పనిచేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు సముచితస్థానం

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్

మహేశ్వరం,జూన్ 21(ప్రభాత ఉదయం): పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ శ్రేణులతో మాట్లాడుతూ... నియోజవర్గంలో అసెంబ్లీ ఎలక్షన్ ముగిసిన తర్వాత మన కాంగ్రెస్ పార్టీ పదవులు రద్దాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన పదవులను ఎవరికి ఇవ్వలేదన్నారు,ఈ విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్త ప్రతి ఒక్కరు గమనించాలన్నారు.పార్టీ నూతన కమిటీలు వేసే వరకు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని ఆయన సూచించారు.



జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న తోట శ్రీనివాసరావు

## జోగులాంబ గద్వాల్ జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన తోట శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా ఎస్ పి గా తోట శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో భాద్యతలను స్వీకరించారు. కార్యక్రమం లో ముందుగా నూతన ఎస్పీ కి జిల్లా డిఎస్పీ లు సత్యనారాయణ, నరేందర్ రావు లు పుష్ప గుఛ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు .అనంతరం ఎస్పీ శ్రీనివాసరావుకు పోలీస్ అధికారులు గౌరవ వందనం సమర్పించారు. శ్రీనివాసరావు 2007 బ్యాచ్ గ్రూప్ -1 అధికారిగా నియమితులై పాడేరు, జనగామ లలో డి.ఎస్పీ గా విధులు నిర్వహించారు. నందిగామ- కృష్ణ జిల్లా, కొత్తగూడెం లలో ఓ ఎస్ డి గా విధులు నిర్వహించారు. అదనపు ఎస్పీ గా ప్రమోషన్ పొంది స్టేట్ ఇంటల్లిజెన్సీ విభాగం లో విధులు నిర్వహిస్తూనే ఎస్పీ గా ప్రమోషన్ పొందారు. ఎస్పీ గా స్టేట్ ఇంటల్లిజెన్సీ విభాగం లో , గవర్నర్ దగ్గర ఏ డి సి గా విధులు నిర్వహించారు. అనంతరం 2013 సంవత్సరం లో ఐపీఎస్ గా ప్రమోషన్ పొంది సి ఐ డి లో , సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ గా విధులు నిర్వహించారు. బాలనగర్ లా %డ% ఆర్డర్ డీసీపీ గా విధులు నిర్వహిస్తూ బదిలీ లో భాగంగా జిల్లా ఎస్పీ గా శ్రీనివాస్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాలోని ఇన్స్పెక్టర్ అధికారులు, ఎస్సై లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

# యోగ నిత్య జీవితంలో భాగం కావాలి







యోగా చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం) యోగ అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ సనాతన కాలం నుండి భారత దేశంలో ప్రతిరోజూ మన భారతీయులు చేసే యోగా ఆసనాలు నేడు ప్రపంచ ప్రాచుర్యం పొంది ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నిత్యం యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి, చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగా చేసే విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వారు నిత్య జీవితం లో చేసే పనుల్లో చాలా చురుకుగా ఉంటారని అన్నారు. గర్భిణీలు యోగా చేయడం ద్వారా సుఖ ప్రసవాలు జరుగుతాయని డాక్టర్లు చెప్పున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి. పెద్ద పెద్ద యూనివర్సిటీల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులను సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ... సాంకేతిక యుగంలో మానసిక ఒత్తిడి, ప్రతి ఒక్కరూ లేచినప్పటి నుండి ఉరుకులు పరుగులతో పనిచేస్తుంటారని తద్వారా ఆరోగ్యం త్వరగా కోల్పోయే ప్రమాదం ఉ ంటుందన్నారు. అందువలన ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. అనంతరం దాదాపు 40 నిమిషాల పాటు యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ , యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, నేషనల్ కోచ్ మరియు వనపర్తి డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సుగుణ , ప్రెసిడెంట్ రాంరెడ్డి, వై స్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు పాల్గొని యోగా చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.